**నాల్గవ ఇండియా-ఆఫ్రికా ఫోరం సమ్మిట్**

ఏప్రిల్ 23, 2026

ఆఫ్రికన్ యూనియన్ కమిషన్ సహకారంతో న్యూఢిల్లీలో 31 మే 2026 తేదీన నాల్గవ ఇండియా-ఆఫ్రికా ఫోరం సమ్మిట్ (IAFS-IV) కు భారతదేశం ఆతిథ్యం ఇస్తుంది. భారతదేశం-ఆఫ్రికా యొక్క ప్రస్తుత భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి మరియు వివిధ రంగాలలో సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఒక రోడ్‌మ్యాప్ రూపొందించడానికి IAFS-IV ఆఫ్రికా ఖండం, ఆఫ్రికన్ యూనియన్ కమిషన్ యొక్క నాయకులను, మరియు ప్రాంతీయ సంస్థలకు చెందిన ప్రతినిధులను ఒక్క చోటుకు చేరుస్తుంది.

2. న్యూఢిల్లీలో 23 ఏప్రిల్ 2026 తేదీన IAFS-IV యొక్క లోగో, థీమ్ మరియు వెబ్‌సైట్ (www.iafs2026.in) ను విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఆవిష్కరించారు. భారతదేశం-ఆఫ్రికా భాగస్వామ్యం యొక్క సమగ్ర స్వభావాన్ని ప్రతిబింబించే "IA స్పిరిట్: ఇండియా ఆఫ్రికా స్ట్రాటెజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫర్ ఇన్నోవేషన్, రెసిలియెన్స్, అండ్ ఇన్‌క్లూసివ్ ట్రాన్స్‌ఫర్మేషన్" అనే శీర్షిక కింద ఈ శిఖరాగ్ర సదస్సు  నిర్వహించబడుతుంది. శిఖరాగ్ర సదస్సు ప్రారంభం అవ్వడానికి ముందు, మే 28న సీనియర్ అధికారుల సమావేశం నిర్వహించబడుతుంది, ఇందులో భారతదేశం మరియు ఆఫ్రికా మధ్య సహకారం యొక్క కీలక రంగాలపై చర్చించబడుతుంది, ఆ తరువాత 29 మే 2026న భారతదేశం-ఆఫ్రికా విదేశాంగ మంత్రుల సమావేశంతో సహ అనేక సన్నాహక సమావేశాలు నిర్వహించబడతాయి.

3. భారతదేశం-ఆఫ్రికా ఫోరం సమ్మిట్ అనేది ఆఫ్రికన్ దేశాలు మరియు AU కమిషన్‌తో సంప్రదింపులను పెంపొందించడానికి మరియు పరస్పర గౌరవం, సమానత్వం, ఐక్యత మరియు భాగస్వామ్య శ్రేయస్సు సూత్రాల ద్వారా మార్గనిర్దేశం చేయబడిన పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని అభివృద్ధి చేయడానికి ఒక ముఖ్యమైన వేదిక. ఇంతక మునుపు నిర్వహించబడిన ఇండియా-ఆఫ్రికా ఫోరం సమ్మిట్ ఫలితంగా ఆఫ్రికా దేశంలో భారతదేశం ద్వారా అభివృద్ధి సహకారం మరియు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు భారీగా విస్తరించబడ్డాయి.

4. భారతదేశం మరియు ఆఫ్రికా మధ్య స్నేహం మరియు సహకారం యొక్క సన్నిహిత సంబంధాలను మరింత పటిష్టం చేయడానికి మరియు దక్షిణ-దక్షిణ ఫ్రేమ్‌వర్క్ కింద భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి రాబోయే శిఖరాగ్ర సదస్సు ఒక చారిత్రాత్మక సమావేశంగా నిలిచిపోతుంది. గత దశాబ్దంలో

అభివృద్ధి చేసిన సుపరిపాలన మరియు సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రదర్శించడానికి ఇది ఒక గొప్ప సందర్భంగా నిలుస్తుంది.

**న్యూఢిల్లీ**
**ఏప్రిల్ 23, 2026**